నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



Saturday 15-6-2024 Pages : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 65 Rs 6.00





Scan QR to hear and read this news in our Netidhatri

# Who Will Become BJP Chief In Telangana State?




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


## Who can fill the place of Bandi Sanjay

- Now Etela Rajendar Name came into forefront
- Can Aravindkumar get success in his silent efforts?
- Raghunandan Rao also ready to take charge
- All of a sudden Ramachandra Rao name came into limelight
- D.K. Aruna also is in fray
- Who can stop Etela?
- Will Bandi extends support to Etela?
- There are no good relations between Bandi and Raghunandan Rao
- Etela and Kishan Reddy may not consistent each other
- Can Aravind get the chance?
- Is there any leader who is acceptable to all?
- Who can successfully attack the government?
- Is Etela war of words can move Revanth Government?
- How far Raghunandan Rao oration can be useful?
- Can Etela capable enough to attack Congress and BRS?
- Who has enough skill to use innuendo words?

HYDERABAD, NETIDHATHRI :

It is very common in any National Party, when ever State Unit President changed there will be continues discussions on successor. It is wonder that in Telangana BJP now wide range of discussions are going on the successor of Bandi Sanjay! By looking at this situation, you may fell in surprise because it remains a unique conditio n prevailing in this state. If

2




# Who Will Become BJP Chief In Telangana State?



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERABAD, NETIDHATHRI :

It is very common in any National Party, when ever State Unit President changed there will be continues discussions on successor. It is wonder that in Telangana BJP now wide range of discussions are going on the successor of Bandi Sanjay! By looking at this situation, you may fell in surprise because it remains a unique conditio n prevailing in this state. If one keenly observes this, you can easily understand the impact created by Bandi Sanjay on party development in this state. Before to Bandi Sanjay number of leaders led the party in the state but none of them had created any impact like Bandi Sanjay. This is the fact that can be acceptable. In previous BJP always continued its existence by making alliances with other parties but now entire situation changed. Now BJP is in such a strong enough position to command any alliance with other parties. The credit goes to Bandi Sanjay for bringing the party to this stage. Now BJP National leadership is thinking to appoint a new President for Telangana. In this back ground it is natural that everybody to think that new leader shall be in a position to make party much stronger than Bandi Sanjay did. At present Kishan Reddy continuing in two posts, one is Central Minister and party State Unite President is other. One and half year back Bandi Sanjay remain as party president and everybody thought that he will continue in this post till Assembly Elections but the party leadership removed him from this post showing the cause of end of tenure. Then Party high command made Kishan Reddy as State Party Chief. Unfortunately under his leadership entire party collapsed and reached to bottom level. Till then under the leadership of Bandi Sanjay party had grown to a stage that it had looked upon alternative for BRS. That is the credibility of Bandi who driven the party to this level. He became success in creating belief in every body that BJP will definitely attain the goal of reaching power in the state. He had done his 'padayatra' which received good response from the masses. No other BJP leader has organised such 'padayatra' in previous occasions. After Bandi Sanjay, the present Chief Minister Revanth Reddy began his 'padayatra' which facilitated Congress to attain power. Even present Deputy Chief Minister Mallu Bhatti Vikramarka also made his padayatra after the above the two leaders. Like that Bandi Sanjay became the first leader to organise Padayatra in Telangana.

At present suspense is being continued in BJP regarding new boss for the party in Telangana. The new leader must have the qualities like skilful speaker, capability to attract all sections of the people and who can mingle with the masses to run the party most dynamic mode. Finally he must capable enough to raise the strength of the party in the state to ten times more than what it is now. The leader must be skilful enough to speak in 'Telangana dialect' and make his arguments in acceptable manner to people. He must always be in alert to attack on Congress Government and simultaneously on BRS. For this purpose he must possess thorough knowledge on the regions of Telagnana and problems prevailing in those areas. He must wise enough to know what really people want and raise his voice in favour of them. He must also have knowledge on lands in Telangana and be able to speak on the issues of farmers. The leader who always continues to sit in AC rooms and develop his own formulations is not required for present Telangana. A leader always be remain with people and if require he must prepare himself to start 'padayatra' again. He must be able to convince the people and prepare them to give the party a chance in the state. He must have well understanding on loans and income of the state. After conducting study on financial situation in the state, must have clear cut idea on what to do for bringing the party into power. At one side being continue his good relations with party cadre at field level, on the other side he must be skilful enough to prepare strategies to strengthen the party at all levels. This can be achieved only after having time to time discussions with party workers and leaders at different levels with his leadership qualities. There prevails an opinion among party cadre that these abilities are being possessed only by Etela Rajendar. At the same time pervasion of different opinions on Etela Rajedar candidature have also seen in the party. It is said that Bandi Sanjay may strongly oppose Etela Rajendar to become party president.

What is the reason behind the antagonism of Bandi Sanjay against Etela Rajendar? There are some allegations that, Etela had key role in extricating Bandi Sanjay from the post of Party President when party was in full swing to reach strong position in the state. After removing Bandi Sanjay party high command appointed Kishan Reddy as party chief in the state. Then Bandi commented that, 'let him do his work properly', which intended towards Etela Rajendar. Nobody is expecting that Bandi Sanjay who is in Central minister can accept Etela Rajendar as party president in Telangana. There are rumours that on Monday Bandi Sanjay along with Etela Rajendar met Amit Shah in Delhi. It is said that this is only to show that there are no differences between Bandi and Etela. It is very clear that Etela won't get cooperation from Bandi Sanjay. At the same time there are no cordial relations between Bandi and Raghunandan Rao. During Padayatra, Raghunandan Rao alleged that there was no information to him regarding to padayatra of Bandi. In fact before selecting Bandi Sanjay as BJP state chief, Raghunandan Rao name was considered by the BJP high command. With nobody expectation Bandi Sanjay name came to limelight and he became the party chief. Now an opportunity came for Raghunandan Rao to become state party chief. Really speaking Raghunandan Rao is skilled speaker. His spontaneous response always fixes his opponents. At present such leader is require for the party.

Etela Rajendar is good orator but his speeches won't attract the youth. Whereas the words uttered by Raghunandan Rao are direct in nature. Etela Rajender being participated in Telangana movement, his words are not in direct or harsh in nature but they are in smooth fashion. This characteristic nature of Etela can't compete with war of words of Revanth. Raghunandan Rao can be able to attack on targeted manner. He has the ability to flay on BRS leaders. Another leader Aravind belong to Nizamabad also has this same talent but he can be said as smooth going leader. Whenever occasion arises he attacks his opponents in aggressive manner. Even Bandi Sanjay did not exhibit any aggressiveness during his tenure. Mahabubabad leader D.K. Aruna is also good speaker. She can attack with her war of words either Congress or BRS in ruthless manner. It is very difficult for her to strengthen the party at field level with intensively touring the state. Ranghunandan and Aravind are capable enough to make tours in field levels. Mainly speaking these three contenders are in the fray for this post. Unfortunately none of them are favour to Bandi Sanjay. We have to look for BJP high command's opinion turn to whose favour. Actually Raja Singh is senior most to all these leaders but his name is not being in limelight because of his aggressive behaviour sometimes left the party in trouble. In BJP the tenure of party president is three years. There is no chance to extend it for five years. We have to wait and see for the decision of BJP National leadership on this crucial post.

నేటిధాత్రి
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నిష్పక్షపాత వార్తల నిజరూపం


## టీజీ ఐసెట్ 2024 ఫలితాలు విడుదల..

**91.92 శాతం ఉత్తీర్ణత**




**హైదరాబాద్ , నేటిధాత్రి :**
టీజీ ఐసెట్ 2024 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ కలిసి శుక్రవారం ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో 91.92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 86,156 దరఖాస్తు చేసుకోగా, 71,647 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 5, 6 తేదీల్లో ఐసెట్-2024 ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఐసెట్ ఫలితాల కోసం ఈ వెబ్‌సైట్‌ను https://icet.tsche.ac.in లో చూడండి.

శుక్రవారం 14-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 64 రూ॥ 6.00



## శాంతియుత పరిష్కారానికి భారత్ ప్రయత్నాలు కొనసాగుతాయ్

**ప్రధాని నరేంద్ర మోదీ**

**ఢిల్లీ, నేటిధాత్రి :**
రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతియుత పరిష్కారం భారతదేశం ప్రయత్నాలు కొనసాగుతూనే ఉంటాయని

10 లో



10 లో

# అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చారు..
# కానీ పోస్టింగ్ ఇవ్వలేదు

**సీఎం రేవంత్ ఇంటి ముందు గురుకుల టీచర్ల ఆందోళన**



## తీహార్ జైలులో కవితతో కేటీఆర్ ములాఖత్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఢిల్లీలోని తీహార్ జైలులో కవితతో కేటీఆర్ ఈరోజు ములాఖత్ అయ్యారు. మర్యాదపూర్వకంగా కవితను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు జ్యుడీషి యల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి రెండు వారాల పాటు పొడిగించిన విషయం తెలిసిందే.
సీబీఐ నమోదు చేసిన కేసులో ఈ నెల 21 వరకు ఆమెకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు చదువుకోవ డానికి తొమ్మిది పుస్తకాలు కావాలని కోర్టుని కోరగా.. అందుకు న్యాయస్థానం అనుమతించింది.
తదుపరి విచారణ ఈ నెల 21న జరగనుంది. ఆమెను కలిసిన తర్వాత కేటీఆర్ హైదరాబాద్‌కు తిరుగు పయనం అయ్యారు...



10 లో

## వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్?

- ప్రియాంకను బరిలోకి దింపేలా ప్లాన్
- కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయి

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఫైర్**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన కాంగ్రెస్ పార్టీ, 191 రోజులు గడిచినా ఆచరణలో మాత్రం విఫలమైంది. పక్క రాష్ట్రం ఏపీలో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి గారు అన్ని రకాల పింఛన్లు పెంచితే, ఒరిస్సా ముఖ్యమంత్రి వరి కనీస మద్దతు ధర క్వింటల్ కు రూ. 3100 చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా, వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4వేలు, దివ్యాంగులకు 6వేలు పెంచుతూ తక్షణం నిర్ణయం తీసుకోవాలి. 10% మాత్రమే పండించే సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చేతులు దులుపుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించాలని టిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన 6 గ్యారెంటీలు, 13 హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.





## ఇందిరమ్మ ఇళ్లకోసం లబ్దిదారుల ఎదురుచూపు

- ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటామన్న మంత్రి
- ఇల్ల నమూనాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం

**ఖమ్మం, నేటిధాత్రి :**
తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినా, ఎన్ఇనకల కారణంగా ఇంకా పట్టాలకు ఎక్కించలేదు.

10 లో



## నీట్ అక్రమాలపై మోడీ మౌనం

- పేపర్ లీక్ కాకుంటే బీహార్‌లో 17 మంది అరెస్ట్ దేనికి
- నీట్-2024 అవకతవకలపై కేంద్రాన్ని కడిగిపారేసిన కాంగ్రెస్

10 లో




## తెలంగాణను రోల్‌మాడల్‌గా నిలబెడతాం


**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ, నేటిధాత్రి :**
రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి

10 లో

# జూలై 7నుంచి ఆషాఢ బోనాలు





**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఏటా జరిగే ఆషాఢ బోనాలు జూలై7న ప్రారంభం కానున్నాయి. గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో

10 లో



8 లో

## పక్క రాష్ట్రాన్ని చూసి రేవంత్ నేర్చుకోవాలి

**బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి**



10 లో

## పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు

- 18న కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ
- అసెంబ్లీ సమావేశాలను ఖరరారు చేసే యోచన



## రుణమాఫీపై కాంగ్రెస్ సర్కార్ ఆంక్షలు గర్హనీయం

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన ప్రాతిపదికగా ప్రభుత్వం రుణమాఫీ అమలు నిర్ణయంపై మాజీ

10 లో



10 లో

## రాష్ట్రంలో ముమ్మరంగా వ్యవసాయ పనులు

**మరిన్ని వర్షాలు పడితే జోరుగా నాట్లకు అవకాశం**

## గ్రామాల్లో రాజకీయ సందడి

**ప్రజలకు కృతజ్ఞతలు చెప్పే పనిలో నేతలు**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగియడంతో ఇరు తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ రాజకీయ సందడి మొదలయ్యింది. వచ్చేది స్థానిక ఎన్నికల కాలం కావడంతో ఛోటామోటా నేతలు

10 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
15-06-2024 శనివారం

# 69వ సారి రక్త దానంచేసిన ధ్యానం ప్రవీణ్



వనపర్తి, నేటిధాత్రి :
ప్రపంచరక్తదాతల దినోత్సవం సందర్భంగా ధ్యానం ప్రవీణ్ కుమార్ 69 వ సారి రక్తదానం చేశారు వీరిని ఆదర్శంగా తీసుకొని వీరి కుమారుడు ధ్యానం గౌతమ్ కుమార్ ప్రథమ సారి రక్తదానం చేశారు ధ్యానం ప్రవీణ్ కుమార్ ధ్యానం గౌతమ్ కుమార్ గ బిజెపి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ మెడికల్ ఇంచార్జ్ శ్రీనివాస్ గారు నాగరాజు యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాగితాల మధురాజశేఖర్ నవీన్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ లక్ష్మీ లక్ష్మీపతి మహమూద్ మరియు సభ్యులందరూ సన్మానం చేశారు.

# మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక భరోసా



రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
రామకృష్ణాపూర్ పట్టణంలోని సివి రామన్ పాఠశాలలో 15 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా సేవలందించి ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన కొత్వాల్ సురేందర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు మరణించిన విషయాన్ని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. పూర్వ విద్యార్థులు సుమారు 1,25, 000 వేల రూపాయలు జమ చేసి మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు అందించారు. మరణించిన ఉపాధ్యాయుడి సేవలను గుర్తించి వారి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గురజాల రవీందర్రావు, హెడ్మాస్టర్ కనుకుంట్ల సురేందర్ రావు లు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివి రామన్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన పెద్దపెల్లి ఉప్పలయ్య సైతం పాల్గొన్నారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

- భూపాలపల్లి జిల్లా బాధ్యులు మొక్కిరాల జనార్ధన్ రావు
- గణపురం మండల కేంద్రంలో ఘనంగా టిడిపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు



గణపురం, నేటిధాత్రి :
గణపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడని తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి జిల్లా బాధ్యులు మొక్కిరాలజనార్ధన్ రావు అన్నారు టిడిపి జిల్లా నాయకులు, ఎన్టీఆర్ వీరాభిమాని దండుగుల అశోక్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలకే జగన్ పాలనను పాతాళంలోకి తొక్కారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా మరి కొద్ది రోజుల్లోనే తెలంగాణ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం ఎన్టీఆర్ వీరాభిమాని దండుగుల అశోక్ ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ బాధ్యులు అందె భాస్కరాచారి పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి మాచర్ల నాగేష్ రేగొండ మండల అధ్యక్షులు గాజా శ్రీనివాస్ ఎన్టీఆర్ అభిమాని సిరిగినేని బాబురావు బట్టుపల్లి పాల్గుణ యువత రాష్ట్ర నాయకులు కురుమ లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు మనోహర్ తెలుగుదేశం పార్టీ యువత పాల్గొన్నారు.

# జమ్మికుంట పత్తి మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

**క్వింటా పత్తి ధర 7250**




జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట పత్తి మార్కెట్ కు నాలుగు రోజులు సెలవులు ఇస్తున్నట్లు కార్యదర్శి రెడ్వనాయక్ తెలిపారు ఈనెల 15వ శనివారం వారాంతపు యార్డ్ బందు 16వ ఆదివారం సాధారణ సెలవు 17వ సోమవారం బక్రీద్ పండుగ సెలవు 18న మంగళవారం బిజిగిరి షరీఫ్ ఉర్సు జాతర సందర్భంగా సెలవు ఉన్నట్లు తెలిపారు తిరిగి 19న ప్రయవిక్రయాలు ప్రారంభమవుతాయని రైతులు గమనించి సహకరించగలరని కోరారు అలాగే ఈరోజు 12 మంది రైతులు వాహనాల్లో 130 క్వింటాళ్ల విడిపతి విక్రయానికి తీసుకురాగా 7250 గరిష్టంగా 6800 కనిష్టంగా పలికింది గోనెసంచుల్లో ముగ్గురు రైతులు రెండు క్వింటాలు తీసుకురాగా 6500 వ్యాపారులు ఖరీదు చేశారు.

# పేదలకు అండగా ఎర్రజెండా

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్డి అబ్బాస్.**



భూపాలపల్లి, నేటిధాత్రి :
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగే జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కార్లమర్స్ కాలనీలో ప్రారంభమయ్యాయి. జెండా ఆవిష్కరణ చేసిన వెలిశెట్టి రాజయ్య, ఈనాటి క్లాసులకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ , సిపిఎం పార్టీ విశిష్టత ప్రతినిధులకు వివరించారు. ఎర్ర జెండానే పేద ప్రజలకు అండ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పార్టీలే ముందు ఉంటాయని, ప్రజల మౌగోళిక సమస్యల పరిష్కారం ఎర్రజెండా పార్టీలతోనే సాధ్యమని, బూర్జువ పార్టీలు, పెట్టబడదారులు ప్రజల శ్రమను దోచుకొని లాభాలు గడిస్తాయన్నారు. ప్రపంచ దేశాలలో ఎర్రజెండాకు ఆదరణ పెరుగుతుంది. భారతదేశంలో కూడా సిపిఎం ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది. కార్మికుల పక్షాన, రైతుల పక్షాన, కూలీల పక్షాన, మహిళలు, విద్యార్థులు, యువజనులు, దళిత గిరిజనులు, మైనార్టీల రక్షణ కోసం సమర శీలంగా పోరాటం చేసేది సిపిఎం పార్టీ దాని ప్రజాసంఘాలు మాత్రమే అని అన్నారు. పెట్టుబడి రాజ్యం కూల్చాలి, కార్మిక,శ్రామిక రాజ్యం రావాలి. దానికి ప్రతి కార్యకర్తసమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. సిపిఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ, జిల్లాలో రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, ఇంజనీరింగ్ కాలేజీ, బీఈడీ కళాశాల, ఈ పట్టాలు లేని పేదలి పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఇప్పుడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించాలని, ప్రభుత్వాన్ని కోరారు. రెండు రోజులపాటు జరిగే ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ శ్రేణులకు శిక్షణ ఇస్తున్నాము భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. రెండు రోజులపాటు జరిగే ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా గుర్రం దేవేందర్ పార్టీ జిల్లా నాయకుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, సతీష్ కుమార్,శ్రీకాంత్, ప్రీతి, పార్టీ నాయకులుఏ రమేష్,శేఖర్, మహేందర్, రాజేందర్,కుమార్, లక్ష్మక్క రజిని,రజిత, నరేష్, రోజా,తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని లబ్ధిదారుల ధర్నా



భూపాలపల్లి, నేటిధాత్రి :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని 468 డబుల్ బెడ్ రూమ్ లు కట్టి ఇవ్వడం జరిగింది 392 డబుల్ బెడ్ రూమ్ లను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లబ్ధిదారులను ఎంపిక చేసి డ్రా పద్ధతి ద్వారా లబ్ధిదారులకు ఇంటి నెంబరు కేటాయించి ఇవ్వడం జరిగింది కానీ పంచిన డబుల్ బెడ్ రూమ్ లకు పట్టాలు ఇవ్వలేదు తరువాత అసెంబ్లీ ఎలక్షన్లు రావడంతో రాష్ట్రంలోఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. తరువాత లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లడానికి అర్హత లేకుండా పోయింది రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్ అయిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారులకు వచ్చింది గత ప్రభుత్వం చేసిన పనులను అన్నిటిని ఎక్కడికక్కడ ఆపివేసింది దానితో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు మాకు ఇస్తారు అనే ఆశతో ఎదురుచూసి రోజులు గడిచాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు దానితో ఇప్పుడు లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద టెంటు వేసి నిరాహార దీక్షలు చేస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి సమస్యను పరిష్కరించి నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి అని వారు కోరుతున్నారు.

# బాల సాహితీవేత్తకు పురస్కారం

సిరిసిల్ల (నేటిధాత్రి):
కవి, బాలసాహితివేత్త గరిపెల్లి అశోక్ 'అమరవాది ఫౌండేషన్' ప్రధానం చేస్తున్న తొలి డాక్టర్ ఏ.సి. ఎం.ఎల్. ప్రసాద్ హైమావతి బాల సాహిత్య పురస్కారం అందుకోవడం అభినందనీయమని నేషనల్ బుక్ ట్రస్ట్ సదరన్ రీజనల్ ఆఫీసర్ డాక్టర్ పత్తిపాక మోహన్ అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో జరిగిన సభలో అమరావతి ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని జే, చెన్నయ్య మణికొండ వేదకుమార్ చేతుల మీదుగాఅందించి సత్కరించింది. కవి, బాలసాహితీవేత్త, బాలల కోసం వందలాది కార్యశాలలను నిర్వహించిన గరిపెల్లి అశోక్ నాలుగు దశాబ్దాలుగా సాహిత్య సేవ సృజనకు గాను సన్మాన పత్రంతోపాటు ఐదువేల నగదు బహుమతి అందించడం జరిగిందని సాహిత్య అకాడమీ కన్వీనర్ డాక్టర్ సి మృణాళిని తెలిపారు. సిరిసిల్ల మానేరు రచయితల సంఘం అధ్యక్షులు టి.వి. నారాయణ, వెలగొండ రవి, ఆడెపు లక్ష్మణ్ ,గణేష్, వంశీ, అంకారపు రవి, అనిత, శ్రీమతి, సౌమ్య, ధరణి, సుమనచక్రవర్తి, మార్కండేయులు అభినందనలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ స్కాలర్షిప్ కు విద్యార్థులు ఎంపిక



చందుర్తి, నేటిధాత్రి:
ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభగల విద్యార్థులను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పరీక్ష గాను చందుర్తి మండలం మల్యాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివిన ఎల్ల చరణ్, గొర్రె దీక్ష అను ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా ఉపకార వేతనాన్ని అందిస్తోంది. పరీక్షకు సంబంధించిన ప్రకటనను తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ విభాగం తాజాగా విడుదల చేసింది. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. 1000 చొప్పున ఏడాదికి మొత్తం రూ. 12,000 స్కాలర్షిప్‌గా అందిస్తారు. 9వ తరగతి నుంచి ఇంటర్ పూర్తయ్యే వరకు వీరికి స్కాలర్‌షిప్ అందుతుంది. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు అభినందించారు.

# స్వంత ఖర్చులతో నోట్ పుస్తకాల పంపిణీ


- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి.



మరిపెడ, నేటిదాత్రి :
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని గాలివారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి తమ సొంత ఖర్చులతో విద్యార్థులందరికీ సుమారు 5000 విలువైన నోట్ పుస్తకాలు,పలకలు,బలపాలు, పెన్నులు,పెన్సిల్లు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళీధర్ వెంకన్న,ఫైజుద్దీన్,బాలు, లింగాల మహేష్ గౌడ్ అంగన్వాడి టీచర్లు రాములమ్మ,అచ్చమ్మ,అనిత గ్రామస్తులు వెంకన్న,సునీత లాలయ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఆఫీస్‌లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.**



భూపాలపల్లి, నేటిధాత్రి :
టేకుమట్ల మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడం మూలంగా టేకుమట్ల మండల ప్రజలు చిట్యాల మొగుళ్లపల్లి పోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఆధార్ కార్డు అప్ డేట్ చేయాలన్న ఆధార్ కార్డులో డేటాఫ్ బర్త్ తప్పు పడిన పేరు తప్పు పడిన ప్రజలు ఇతర మండలాలకు అక్కడ పని కాక అనేక ఇబ్బందులు పడతా ఉన్నారు టేకుమట్ల మండలానికి ఆధార్ కేంద్రం మంజూరైన ఇప్పటివరకు ప్రారంభించడం లేదు టేకుమట్ల మండలం కేంద్రంలో తక్షణమే ఆధార కేంద్రం ఏర్పాటు చేయాలని ఉన్నటువంటి మీసేవ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తా ఉన్నారు మండల కేంద్రంలోమీసేవ చుట్టూ ప్రజలు తిరిగి తిరిగి పోతా ఉన్నారు అయినప్పటికీ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు జిల్లా కలెక్టర్ స్పందించి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టి ప్రజలకు సర్వీస్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం లేకపోతే ఆందోళన చేస్తామని చెప్పి తెలియజేస్తున్నాం

# జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వాలి



వనపర్తి, నేటిధాత్రి :
జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వకుండా అధికారులు కాంట్రాక్టర్ వేధిస్తున్న న్నారని ఏఐసీ టి యూ సి అఖిల పక్ష ఐక్యవేదిక కార్మికులకు మద్దతు ఇచ్చి ధర్నా చేశారు కాంట్రాక్టర్ మరియు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న బాధ్యులను శిక్షించాలని ఎ.ఐ.టి.యు. అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మూడు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్స్ కార్మికులకు జీతాలుఇవ్వలేదు అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో రెండు సంవత్సరాలుగా కార్మికుల పేరిట జీతాలు మాయం కావడం జరుగుతుందని దానిపై విచారణ చేయాలని పలుమార్లు ఐక్యవేదిక కోరిందని, విచారణ పేరుతో కార్మికుల వేతనాలు నిలిపివేయడం సమంజసం కాదన్నారు. 148 మంది కార్మికులు పనిచేస్తున్నట్లుగా చూయిస్తూ వారి జీతాలు మాయం చేయడం జరిగిందని, కొందరు వారిని నియమిస్తూ వారి జీవితాలు తీసుకున్నట్లుగా తెలిసిందని, వారి అకౌంట్లో డబ్బులను పరిశీలిస్తే తెలుస్తుందని తెలుపుతూ, విచారణ పేరుతో డబ్బులు లేక అల్లాడుతున్న కార్మికులు ధర్నా చేయడం జరిగింది వారికి మద్దతుగా ఏ.ఐ.సీ.యూ.సీ రాష్ట్ర నాయకులు సురేష్ జిల్లా నాయకులు, గోపాలకృష్ణ, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, ఎస్సీ, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు మద్దతుతెలిపారు. మాతా శిశు సంరక్షణ అంబులెన్స్ ను మరియు ఆస్పత్రిలోని పాత మరియు కొత్త ఇనుప మంచాలు, తదితరు సామాన్లు టెండర్ లేకుండా అమ్ముకున్నారని వాటిపై విచారణ చేసి దోషులను శిక్షించాలని, ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. వెంటనే జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చర్యలు తీసుకోవాలని బాధ్యులను శిక్షించాలని లేనియెడల ఆందోళన చేస్తామని తెలిపారు.

# ఏఐఎస్‌బీ 74వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- ఏఐఎస్ బి 74వ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్




జమ్మికుంట, నేటిధాత్రి :
మండల యాదగిరి, స్వర్ణోదయం ప్రతినిధి హుజురాబాద్: ఈ నెల 25న జరిగే ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ 74 వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో 74వ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వార్షికోత్సవాల పోస్టర్ ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహోన్నతమైన వ్యక్తి నిష్కలంగా దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనుబంధ విద్యార్థి విభాగం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ అని అన్నారు 1951లో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి దేశ పునర్నిర్మాణం కొరకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న సమాజ స్థాపన కొరకు పనిచేస్తుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల యూనివర్సిటీల పరిరక్షణకై విద్యా కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా గత 73 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు రానున్న రోజుల్లో సైతం విద్యారంగ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేయడానికి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు అటువంటి మహోన్నతమైన చరిత్ర గలిగిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ 74వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ నాయకులు కుక్కముడి రాజేష్ కొండ్ర నాగేష్ వినయ్ సాగర్ రాము, నవీన్, రాకేష్ అజయ్ అంజి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై ఫిర్యాదు



హుజురాబాద్, నేటిధాత్రి:
సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బి.ఆర్.ఎస్. నాయకుల పై హుజురాబాద్ ఏసిపి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు...గత 10 రోజులుగా కొందరు పార్టీ నాయకులు మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ గారి పైన మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురించి 'సోషల్ మీడియా 'వేదిక గా అసత్యపు ప్రచారాలు చేస్తు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు వ్రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మేకల తిరుపతి కొలిపాక శంకర్ నేరెళ్ళ మహేందర్ గౌడ్ సందమల్ల బాబు చల్లూరి రాహుల్, మహిళా నాయకురాల్లు వేముల పుష్పలత, లంకదాసరి లావణ్య, ఆలేటి సుశీల, పుల్ల రాధ, యండి కరీమా, లక్ష్మీ, దుబాసి బాబు, కుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, సమ్మెట సంపత్, తాళ్ళపెల్లి రమేష్, బండారి సదానందం, మోరె తిరుపతి, గంటా కిరణ్ రెడ్డి, గడ్డం రాఘవేంద్ర, కడారి తిరుమల,తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



వనపర్తి, నేటిధాత్రి :
వనపర్తి పట్టణంలో నడిమి గేరి 1వ వార్డుకు చెందిన ఉండే కోటి డబుల్ రాములు మరణిం చారు కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు లక్ష్మీ రవి యాదవ్, రంజిత్ కుమార్ మోహన్ రాజ్ దేవన్న నాయుడు నాగరాజు పెంటన్న డబుల్ శీను కలిసి మరణించిన ఉండే కోటి డబుల్ రాములు మృతదేహానికి పూలమాలలు వేచి మృతుని కుటుం బ సబ్యుల ను పరామర్శించారు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికే హామీఇచ్చారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
15-06-2024 శనివారం

# ఈనెల 17న బక్రీద్ నమాజుకు ఈద్గా ప్రాంగణాన్ని శుభ్రం చేసిన నాయకులు

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఈనెల 17 సోమవారం రోజున బక్రీద్ నమాజ్ పండుగ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సిఆర్ నగర్ లో బక్రీద్ పండుగ నమాజుకు ఈద్గా ప్రాంగణాన్ని మున్సిపాలిటీ బ్లేడ్ బండితో శుభ్రం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ నెంబరు మహమ్మద్ ఇర్ఫాన్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఫాజిల్ జామ మస్జీద్ అబ్బాసియా మజీద్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ హబీబ్ మరియు కాంగ్రెస్



పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకింద హోటల్ టేస్ట్ వేరే లెవెల్

## పొద్దుగాలనే హోటల్ షురూ గిరాకి ఫుల్ గురూ

**పరకాల, నేటిధాత్రి :**
ఈ హోటల్ బయటికి కనిపించేది వేరు లోపల కనిపించేది వేరు వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో గల వాసవి హోటల్ రుచికి పెట్టింది పేరు ఈ హోటల్ పట్టణంలోని డాక్టర్ సంజీవయ్య హాస్పిటల్ సమీపంలో ఒక భారీ వేప చెట్టుకింద వాసవి టిఫిన్ సెంటర్ పేరుట నెన్నుట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. గతంలో హన్మకొండ లో రమేష్ ఒక క్యాంటిన్ పెట్టి జీవనాన్ని కొనసాగించే వారు.



### ఒక్కో వంటకానికి ఒక్కో మాస్టర్..

ఈ హోటల్ లో ఇడ్లి,దోస,వడ పూరిల వంటి రకాలు దొరకడం జరుగుతుంది. రుచి మీద దృష్టిపెట్టి ఒక్కో టిఫిన్ కి ఒక్కో మాస్టర్ ను పెట్టి ది బెస్ట్ అనిపించేలా తయారు చేయించడం జరుగుతుంది. ఒక్కో వంటకానికి ఒక్కో ప్రత్యేక రుచి కలిగి ఉందని చెప్పుకోవచ్చు.

### పొద్దుగాలనే హోటల్ షురూ,గిరాకి ఫుల్ గురూ..

దాదాపు 5 గంటలనుండి 12 గంటల వరకు ఈ హోటల్ అందుబాటులో ఉంటుందట అవసరాల నిమిత్తం పరకాల కు వచ్చే ప్రజలు ఎంత సమయనైన వెచ్చించి ఈ హోటల్ లో తప్పకుండ టిఫిన్ చేసి వెళ్తారంటా తమ కుటుంబ సభ్యులు అంతకలిసి ఈ హోటల్ పది మంది వరకు పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి సమిష్టి గా పనిచేయడం చాలా సంతోషమని చెప్పవచ్చు.

# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

## ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

**హన్మకొండ, నేటిధాత్రి :**
జిల్లాలో గురుకుల హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలనీ ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్సీఓ విద్యారాణి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య అందించకుండా విద్యార్థులకు సరైన వసతులు కలిపించడంలో అధికారులు విఫలం అయ్యారని మంద నరేష్ అన్నారు ఎప్పటికప్పుడు హాస్టల్స్ నీ సందర్శించి విద్యార్థుల సమస్యలను అధికారులు ప్రజా ప్రతినిధులు తెలుసుకోనీ వారి సమస్యలు పరిష్కరించాలని మంద నరేష్ అన్నారు అదేవిధంగా గురుకుల హాస్టల్స్ లో టెండర్ లు వేసిన



టెండర్ దారులు విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా అన్యాయం చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారి టెండర్స్ నీ బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు విద్యార్థుల కు అన్యాయం చేస్తే జిల్లాలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు ధార సురేష్ ఇప్ప భరత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన పాలిస్టర్ వస్త్ర ఉత్తిదారుల సంఘం ఎన్నికలు

## అధ్యక్షులుగా భాస్కర్ ఎన్నిక



**సిరిసిల్ల (నేటిధాత్రి) :**
సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులుగా ఆడెపు భాస్కర్ ఎన్నికయ్యారు. పాలిస్టర్ అసోసియేషన్ 2024 నూతన కార్యవర్గ ఎన్నికల కు నిర్వహించగా ఇప్పటికే నలుగురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికలలో ఇద్దరు అభ్యర్థులు పోటీ పడగా ఆడెపు భాస్కర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మామిడాల భూపతి ప్రకటించారు. ఎన్నికైన కార్యవర్గంలో అధ్యక్షుడుగా ఆడెపు భాస్కర్, ఉపాధ్యక్షులుగా దూడం రమేష్, ప్రధాన కార్యదర్శిగా అంకాలపు రవి, కోశాధికారిగా మండల బాలరాజు, సహాయ కార్యదర్శిగా బండారి అశోక్ లు ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల అధికారి, పోపా ఉపాధ్యక్షులు మామిడాల భూపతి అందించారు.

# ఘనంగా చేగువేరా జయంతి వేడుకలు

## యువతకు చేగువేరా ఆదర్శం

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో చేగువేరా యువత ఆదర్శంగా తీసుకోవాలని పూలె యువజన సంఘం ఆధ్వ ర్యంలో చేగువేరా జయంతి వేడుకను ఘనంగా నిర్వహిం చడం జరిగింది. పూలె యువజన సంఘం అధ్యక్షులు పిట్టల వికాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వికాస్ మాట్లాడుతూ అమెరికా దేశంలో దృఢంగా ఉన్న ఆర్థిక తారతమ్యాలు, ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ, నూతన వలసవాదం, సామ్రాజ్య వాదము పైన పోరాడిన పోరాట యోధుడే చేగువేరా అన్నారు.



చేగువేరా ప్రపంచ విప్లవకారుడని ప్రతి ఒక్కరు హక్కులకోసం చేగువేరాలా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూలె యువజన సంఘం నాయకులు చందు, సాయి మనోజ్, బాలరాజు, సన్నీ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:**
బడిబాటలో భాగంగా శుక్రవారం రోజున మండల కేంద్రం కమలాపూర్ లోని ఎంపీపీఎస్ టాకీస్ ఏరియా పాఠశాల లో నూతనంగా ఒకటవ తరగతి లో నమోదు కాబడిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడబ్ల్యుసి పవన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామం



లో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో నమోదు కావాలని, ఆ దిశగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అధ్యక్షురాలు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్పర్సన్ మండ కళ్యాణి మండ కుమార్ అంగన్వాడి టీచర్ పద్మకుమారి పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు...

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**మంచిర్యాల, నేటిదాత్రి:**
శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను కలిసి మీకు అండగా ఉంటానని భరోసాను ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రావాల్సిన ఆర్థిక సహకారం అందేలా కృషి చేస్తానన్నారు. కార్మిక శాఖ నుంచి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు పరిహారంగా మంజూరు చేయిస్తానని ,ఘటనకు కారణమైన భవన యజమానుల నుండి కూడా నష్టపరిహారం ఇప్పిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఎలాంటి అవసరం పడిన తనను సంప్రదించాలని సూచించారు. అలాగే గోడ కూలిన ఘటనకు బాధ్యులైన భవన నిర్మాణ యజమానులతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చర్చించారు. మృతుల కుటుంబాలకు నగదు పరిహారం చెల్లించాలని సూచించగా అందుకు వారు సమ్మతించారు.

# అంగన్వాడి కేంద్రంలో వైద్య పరీక్షలు, సీజనల్ వ్యాధులపై అవగాహన

**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని నర్సక్కపల్లె గ్రామం అంబేద్కర్ కాలనీ ఆర్ బి ఎస్ కే పరకాల బి టీం హనుమకొండ జిల్లా కేంద్రం నుండివచ్చిఅంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రంలో బాల బాలికలకు వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు చిన్న పిల్లలకు సీజనల్ వ్యాధులు మరియు వారికి వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు పుట్టుకతో కలిగే అంగవైకల్యాలు పోషకాహార లోపంతో కలిగే ఇబ్బందులను తగ్గించుట కొరకు సూచనలు చేశారు అంగన్వాడీ సెంటర్లలో లభించే బాలామృతం పాలు గుడ్లు ఆహారమును చిన్న పిల్లలు తీసుకుంటూ అంగన్వాడి సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు గర్భిణీ



బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో భోజనం,కోడిగుడ్లు తిని పాలు త్రాగి సరైన పోషణతో ఉండే ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వాలని తెలియజేశారు. చిన్నపిల్లలకు ప్రతినెల టీకాలను తప్పకుండా వేయించాలని,వ్యాధి నిరోధకతను పెంచుకోవాలని తెలియజేశారు ఇట్టి వైద్య బృందంలో డాక్టర్ రవీందర్, డాక్టర్ సంధ్యారాణి,కవిత ఏఎన్ఎం,బోసు బాబు, ఫార్మసిస్ట్ అంగన్వాడీ టీచర్స్ కోడెపాక సుప్రియ, ఆయా జన్ను వనజ, పిల్లలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టని అమలు చేయాలి

- ➤గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- ➤ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
ప్రైవేటు పాఠశాలలో ఫీజు నియంత్రణ చేయాలని అలాగే గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐడీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, మార్త నాగరాజు మాట్లాడుతూ ఫీజులు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్ , పుస్తకాలు పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు . ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు . సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు . ప్రైవేటు స్కూలు బస్సులపై నిఘు ఉంచాలని పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలని ప్రభుత్వ పాఠశాలలో సిబ్బంది కాక విద్యార్థులచే పలు పనులు చేయిస్తూ సేద తీరుతున్నారు ఇదేమిటని ప్రశ్నించిన తల్లిదండ్రులపై




అమానుషంగా వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు మండలానికి విద్యాధికారి లేకపోవడం వల్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు గతంలో మండల గురుకుల పాఠశాల నుండి విద్యార్థినిలు తప్పిపై శవమై తేలిన గాని జిల్లా విద్య అధికారులకు పట్టించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విద్యార్థి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు మండల విద్యా వ్యవస్థ పై శ్రద్ధ చూపి అలాగే బోధన చేసే టీచర్లపై నిగా పెట్టి ఎప్పటికప్పుడు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల అభ్యున్నతికై సహకరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారుపై సమస్యలపై ప్రభుత్వం సహకరించకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని వారన్నారు కార్యక్రమంలో డివిజన్ నాయకులు అన్జిత్ వంశీ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శి కి యాక్సిడెంట్

## తీవ్ర గాయాలు హస్పటల్ కు తరలింపు

**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుడి మనోహర్ రెడ్డి మరియు మామిడి మధుకర్, శంభునిపల్లి పంచాయతీ కార్యదర్శి ఉదయం 9:40 నిమిషాలకు విధి నిర్వహణలో భాగంగా హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వస్తుండగా రాజ పల్లె దగ్గర అశోక్ లేలాండ్ ట్రాలీ సబ్ రోడ్డు నుండి మెయిన్ రోడ్డుకు ఎక్కే క్రమంలో రోడ్డుపై వస్తున్నటువంటి వెహికల్స్ ని గమనించకుండా నడపడం వల్ల టూ



వీలర్ మీద వస్తున్నటువంటి మనోహర్ రెడ్డికి మరియు మధుకర్ కు టక్కర్ కావడం వల్ల మనోహర్ రెడ్డికి తీవ్ర గాయాలు అయినవి మధుకర్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

# చేగువేరా స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం

**పరకాల, నేటిధాత్రి :**
ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ అన్నారు. పరకాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా జయంతి 96వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ పేదల పక్షాన చివరివరకు పోరాడిన వీరుడు చేగువేరాను యువతరము ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వైద్య వృత్తిలో, ఇంజినీరింగ్ విద్యలో పట్టా పుచ్చుకొని,బహు బాషలలో అనర్గలంగా మాట్లాడే ప్రావీణ్యం,రచయితగా, కవిగా రాణించిన వ్యక్తి చేగువేరా అన్నారు. ప్రజలను ఆర్థిక, రాజకీయ,సాంఘిక దోపిడీ నుంచి విముక్తి కోసం, సామ్రాజ్య



వాదాన్ని అంతమొందించాలని పోరాటం చేసిన గొప్ప విప్లవకారుడు అని వెల్లడించారు. జీవితాంతం ప్రజలకోసం జీవించిన మహానాయకుడు అని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో యువత మతానికి,మత్తు వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వాటిని వదిలి అన్యాయానికి వ్యతిరేకంగా నిలిచినప్పుడే చేగువేరా ఆశయాలు సాధించగలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనీల్,రాకేష్, శివ,మహేష్ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ని సన్మానించిన మస్జిద్ కమిటీ అధ్యక్షులు

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని చల్లూర్ గ్రామంలో హుజురాబాద్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ వర్కిం గోగ్ ప్రెసిడెంట్గా ఇటీవల్ల నియామకమైన మొహమ్మద్ సజ్జద్ ను శుక్రవారం వీణవంక మండలంలోని చల్లూరు, గ్రామ మైనార్టీ సోదరులు పూలమాల శాలువాలతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కష్టపడ్డా కాంగ్రెస్ కార్యకర్తలకు ముఖ్యంగా మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుంది అనడంలో నిదర్శనం సజ్జద్ అని, భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది మైనారిటీలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖుబా మస్జిద్ సదర్ సాహబ్ ఎండి ఖమ్రొద్దీన్, జామా మస్జిద్ సదర్ సాహబ్ ఎండి జాఫర్ సాహబ్ , ఇమామ్లు ముఫ్తి జుబెయిర్



అన్సారి, మౌశీన్ ఆలం, మునిరుద్దీన్, ముస్తాక్ అహ్మద్, మస్జిద్ కమిటీ సభ్యులు ముస్తాక్, నకియుద్దీన్, జీలానీ, ఫకీర్ పాషా, సోహెల్, రషీద్ బాబా, జావీద్ , దౌలత్, రఫీక్ , తౌసిఫ్, ఫెరోస్, షాబుద్దీన్ , సైదుల్లా, మథిన్, ఆఖిల్ పాషా, నిస్సార్, జమీల్, మౌసీన్ , ఆజం తదితరులు ఘనంగా సన్మానించడం జరిగినది.

# పంటలు వరద ముప్పుకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
మోరంచవాగు పరిసరాలలో సాగవు తున్న పంటలు వరద ముంపుకు గురికా కుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు, జెన్కో సిఈ, సింగరేణి అధికారులతో కలిసి ఘణపురం మండ ల పరిధిలోని దుబ్బపల్లి శివారు మోరం చవాగు పరిసరాలు ముంపుకు గురయ్యే పొలాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా వారు మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన భారీ వర్షాలు కారణంగా మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ ఏటా ముంపుకు కారణమవుతున్న అక్కడున్న జామాయిల్ తోటను పూర్తిగా తొలగించి, మోరంచవాగులో వెంటనే పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. మోరంచవాగును శుభ్రపరచాలని అలాగే నీళ్లు వేగంగా వెళ్లేందుకు వాగును వెడల్పు చేయాలని సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను వెడల్పు చేయాలని, దానికి సంబందించిన పనులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని వారం రోజులలోగా పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు.

# ఆధార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ



**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం నీలాద్రిపేట అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకి హైదరాబాద్ వారి సమిష్టి సహస్ర సహకారంతో ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో ఆధార్ సంస్థ డైరెక్టర్ తోలెం రమేష్ స్కూల్ బ్యాగ్స్ పంపిణి చేశారు, ఆయన మాట్లాడుతూ... పిల్లలను ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా పిల్లలో నైపుణ్యం పెరుగుతుందని పిల్లల తల్లీ దండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్, స్వర్ణలత, ప్రైమరీ స్కూల్ టీచర్ కుమారస్వామి, ఆధార్ సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి, రాజబాబు, గ్రామ పెద్దలు సోడి. మాదారం, భీమయ్య గ్రామస్తులు మరియు తదితరులు. పాల్గొన్నారు.







# నీట్ యూజీ అంశంపై సీబీఐ విచారణకు డిమాండ్


## కేంద్రం, ఎన్టీఏకి సుప్రీంకోర్టు నోటీసులు

**డెస్క్, నేటిధాత్రి:** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ 2024 2024) పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షల్లో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు వచ్చాయి. దీనిపై విద్యార్థి సంఘాలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశాయి. నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాల్లో అవకతవకలపై సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశాయి. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ జరిపింది. ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి సుప్రీం నోటీసులు జారీ చేసింది. వీటితోపాటు సీబీఐ, బీహార్ ప్రభుత్వానికి కూడా నోటీసులిచ్చింది. అనంతరం తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది. నీట్ పరీక్షకు సంబంధించి దాఖలైన ఇతర పెండింగ్ పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని స్పష్టం చేసింది. అప్పటి లోపు వివరణాత్మక స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్టీయేకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా జరిగిన వదిషయం తెలిసిందే. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. అయితే, 2019 నుంచి ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఏకంగా 67 మందికి 720కి 720 మార్కులు రావడం, టాపర్లుగా నిలవడంతో నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు మొదలయ్యాయి. ఇప్పటివరకు నీట్ యూజీలో ఒక్కసారి కూడా ముగ్గురికి మించి టాపర్లు లేరు. 2019, 2020లో ఒక్కొక్కరు చొప్పున టాపర్లుగా నిలిచారు. 2021లో ముగ్గురు, 2022లో ఒక్కరు, 2023లో ఇద్దరు టాప్ స్కోరు సాధించారు. కానీ, ఈసారి అసాధారణ రీతిలో 67 మంది టాపర్లుగా నిలవడం, వీరిలో హర్యానాలో ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన ఆరుగురు ఉన్నారనే వార్తలు రావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలు మొదలయ్యాయి. ఈ అంశంపై విద్యార్థులు దేశవ్యాప్తంగా పలు చోట్ల ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలోనే 1563 మంది విద్యార్థులకు కేటాయించిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం సుప్రీంకోర్టుకు తెలిపింది. 'పరీక్ష సమయంలో కోల్పోయిన సమయం వల్ల గ్రేస్ మార్కులు పొందిన 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేయాలని కమిటీ నిర్ణయించింది. వారికి రీ-టెస్ట్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తాం. జూన్ 23న పరీక్ష నిర్వహించి ఈ నెల 30వ తేదీలోగా వారి ఫలితాలను ప్రకటిస్తాం. ఆ తర్వాతే కౌన్సెలింగ్ ఉంటుంది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయకూడదని అనుకునే వారు.. గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో జులై 6 నుంచి ప్రారంభమయ్యే కౌన్సెలింగ్‌కు వెళ్లొచ్చు' అని సుప్రీం కోర్టుకు కేంద్రం వెల్లడించింది.


# అంబానీ కోడలా మజాకానా

చిన్నదైనా పెద్దదైనా సెలబ్రిటీల ఇళ్లలో జరిగే ప్రతి వేడుకా అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ఇక అపర కుబేరుడైన ముకేశ్ అంబానీ ఇంట జరిగే వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. ముఖ్యంగా ఈ ఏడాది అంబానీ ఇంట జరిగిన వేడుకలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ రాధిక మర్చంట్ వివాహం ఈ ఏడాది జులైలో జరగనున్న విషయం తెలిసిందే. దీంతో అంబానీ ఇంట ఐదు నెలల ముందే పెళ్లి వేడుకలు మొదలయ్యాయి. మార్చిలో జరిగిన తొలి ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు హాజరై సందడి చేసిన విషయం తెలిసిందే. ఇక గత నెలలో రెండో ప్రీ వెడ్డింగ్ వేడుకలను కూడా నిర్వహించారు. అత్యంత విలాసవంతమైన భారీ క్రూయిజ్‌లో నాలుగు రోజులు పాటు సముద్రంలోనే ఈ వేడుకలు జరిగాయి ఇక ఈ వేడుకల్లో కాబోయే పెళ్లి కూతురు ఆకర్షణీయమైన దుస్తుల్లో అలరించింది. సందర్భానికి తగినట్లుగా రెడీ అవ్వడం రాధికకు వెన్నతో పెట్టిన విద్య. పండుగలు, పూజలప్పుడు సంప్రదాయ వస్త్రధారణతో మెరిసిపోయే ఈ ముద్దుగుమ్మ.. పార్టీలు, ఇతర అకేషన్లలో మోడ్రన్ లుక్‌లో దర్శనమిస్తుంటుంది. ఈ నేపథ్యంలో క్రూయిజ్ పార్టీలో అంబానీ స్టేటస్‌కు తగ్గట్లు మోడ్రన్ డ్రెస్సులతో అలరించింది. మరోసారి తన ఫ్యాషన్ లుక్స్‌తో కట్టిపడేసింది. ఈ మోడ్రన్ డ్రెస్సుల్లో అంబానీ కోడలా మజాకానా అనిపించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.










# భారతీయుల మృతదేహాలతో కొచ్చిలో ల్యాండ్ అయిన ఐఏఎఫ్ విమానం

**ఢిల్లీ, నేటిధాత్రి:** 45 మంది భారతీయుల భౌతికకాయాలతో కువైట్ నుంచి బయల్దేరిన భారత వైమానిక దళానికి చెందిన విమానం కేరళకు చేరుకుంది. ఉదయం 11 గంటలకు కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యింది. కేరళకు చెందిన 12 మంది, తమిళనాడుకు చెందిన ఏడుగురు, ఏపీకి చెందిన మూడు మృతదేహాలను కొచ్చిలో దింపేసి ఈ విమానం తిరిగి ఢిల్లీకి బయల్దేరనుంది. ఇప్పటికే విమానాశ్రయం వద్ద అధికారులు అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మృతులకు ఎయిర్‌ఫోర్ట్‌లో నివాళులు అర్పించారు. అనంతరం సిద్ధంగా ఉంచిన అంబులెన్సుల్లో మృతదేహాలను స్వగ్రామాలకు తరలించనున్నారు.'వైట్‌లోని మంగఫ్ సిటీలో బుధవారం ఉదయం 6 గంటలకు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎన్‌బీటీసీకి చెందిన 6 అంతస్తుల భవనంలో



చెలరేగిన మంటల్లో అక్కడికక్కడే 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 45 మంది భారతీయ వలస కార్మికులు ఉన్నారు. వంట గదిలో ప్రమాదం జరిగిందని, అనంతరం మంటలు వ్యాపించాయని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ఇరుక్కుపోయి అక్కడ వెలువడిన పొగ పీల్చడం వల్ల పలువురు కార్మికులు చనిపోయినట్టు తెలుస్తున్నది. భవనంలో దాదాపు 160 మంది కార్మికులు పని చేస్తున్నారు. చికిత్స పొందుతున్నవారిని కువైట్‌లోని భారత రాయబారి ఆదర్శ్ పరామర్శించి సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. మృతుల కుటుంబాలకు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రమాదం జరిగిన భవనంలో కార్మికులు కిక్కిరిసి ఉన్నారని పోలీస్ అధికారి ఒకరు తెలిపారు.

# 14 కోట్ల క్యాష్, 7 కిలోల వెండి, 7 దేశాల కరెన్సీ సీజ్



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
మధ్యప్రదేశ్‌లోని ఉజ్జెయినిలో పోలీసులు సుమారు రూ. 14 కోట్ల 60 లక్షల నగదును సీజ్ చేశారు. ఆ ఇంటి నుంచే ఏడు కిలోల వెండి, ఏడు దేశాలకు చెందిన విదేశీ కరెన్సీని కూడా స్వాధీనం చేసుకున్నారు. బుకీలకు చెందిన రెండో రహస్య ప్రదేశాన్ని కూడా పోలీసు రెయిడ్ చేశారు. అక్కడ 9 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 10 మొబైల్ ఫోన్లు, ఏడు ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పీయూష్ చోప్రా ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు ఐజీ సంతోష్ కుమార్ సింగ్ తెలిపారు.



# ఆస్ట్రేలియా వీసా నిబంధనలు కఠినతరం

**కాన్‌బెర్రా, నేటిధాత్రి:**
అంతర్జాతీయ విద్యార్థులు స్టూడెంట్ వీసాలతో ఆస్ట్రేలియాలో నిరవధికంగా ఉండిపోవడాన్ని నిరోధించేందుకు ఆ దేశ ప్రభుత్వం కట్టుదిట్టమైన నిబంధనలను తీసుకొచ్చింది. దీంతో తాత్కాలిక వీసా హెూల్డర్లు ఇకపై ఆస్ట్రేలియాలో ఉంటూ స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేయడం సాధ్యం కాదు. ఈ నిబంధనలు వచ్చే నెల 1 నుంచి అమల్లోకి వస్తాయి. కేవలం దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడేవారికే వీసాలను మంజూరు చేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. టెంపరరీ గ్రాడ్యుయేట్, విజిటర్, మారిటైమ్ క్రూ వీసాల వంటి తాత్కాలిక వీసా హెూల్డర్లు వచ్చే నెల ఒకటి నుంచి ఆస్ట్రేలియాలో ఉంటూ, స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేయడానికి అవకాశం ఉండదు. దీని ప్రభావం ఇప్పటికే ఆస్ట్రేలియాలో ఉన్న వేలాది మంది భారతీయ విద్యార్థులపై పడుతుంది. ఆస్ట్రేలియాలో చదవాలనుకునే విజిటర్ వీసా దరఖాస్తుదారులు ఆ దేశం వెలుపలి నుంచి దరఖాస్తు చేయాలి. తాత్కాలిక వీసాలు తీసుకున్న అంతర్జాతీయ విద్యార్థులు ఆస్ట్రేలియాలో నిరవధికంగా ఉండిపోవడాన్ని నిరోధించేందుకు ఆ దేశం ఈ చర్యలు చేపట్టింది. గత ఏడాది డిసెంబరు 11న ప్రకటించిన నూతన మైగ్రేషన్ వ్యూహంలో భాగంగా ఈ మార్పులను తీసుకొచ్చింది.

# మస్క్‌పై మాజీ ఉద్యోగినుల దావా

**వాషింగ్టన్, నేటిధాత్రి:**
లైంగిక వేధింపుల ఆరోపణలు బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను, ఆయన కంపెనీ 'స్పేస్ ఎక్స్'ను వెంటాడుతున్నాయి. తాజాగా 8 మంది మాజీ మహిళా ఉద్యోగులు స్పేస్ ఎక్స్, మస్క్‌కు వ్యతిరేకంగా కోర్టులో దావా వేశారు. వ్యక్తిగతంగా తమపై కక్షగట్టి ఉద్యోగంలో నుంచి తొలగించే ఉత్తర్వులు మస్క్ ఇచ్చాడని దావాలో వారు ఆరోపించారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేయగానే, తమను ఉద్యోగంలో నుంచి తొలగించారని పేర్కొన్నారు. మహిళల్ని లైంగిక వస్తువులుగా మస్క్ పరిగణిస్తున్నాడని, పని ప్రదేశంలో నెలకొన్న వాతావరణాన్ని ఎవరైనా సవాల్ చేస్తే ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వచ్చేదని వారు ఆరోపించారు.



# శాస్త్రవేత్తల అనుమానం.

## భూమిపై మనుషుల రూపంలో ఏలియన్లు!

న్యూయార్క్, ఏలియన్లు ఉన్నారా? ఉంటే ఎక్కడున్నారు? భూమిపైకి వస్తున్నారా? ఎవరితో సంబంధం కలిగి ఉన్నారు? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం దొరకటం లేదు. అయితే, ఏలియన్లు భూమ్మీద నివసిస్తున్నారేమోనని శాస్త్రవేత్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మనుషుల్లా వేషధారణ మార్చుకొని భూమిపై మనుగడ సాగిస్తుండొచ్చని హార్వర్డ్ వర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం వెల్లడించింది. యూఎఫ్‌వోలు అనేవి భూమిపై ఉన్న ఏలియన్ స్నేహితులను కలిసేందుకు గ్రహాంతర వాసులు వినియోగించే స్పేష్‌షిప్‌లు అయ్యుండొచ్చని వారు అంచనా వేశారు.



# ఏది మంచి? ఏది చెడు?

పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.

**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం– నోటి దుర్వాసన
మలబద్ధకం
వాంతులు
తలనొప్పిజి
పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉ పయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ
గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ
తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది
శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు



పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం
గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ
క్యాలరీలు కొవ్వుగా మారతాయి
అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.


యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉ ండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

# నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!




నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

# ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెస్ట్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

# ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

# చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం

చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్థాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర



ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!

మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.


వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు



ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది. విటమిన్– బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

# ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్థకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్జూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉ ంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉ ంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.




# నెట్టింట కపుల్ సాంగ్ సూసేకి ఫీవర్

♦పుష్ప ది రూల్ పాట అరుదైన ఫీట్

పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాలీవుడ్ సినిమా పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వంలో పుష్ప ఫ్రాంఛైజీలో వస్తున్న సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కాగా రీసెంట్‌గా ఈ మూవీ నుంచి కపుల్ సాంగ్ సూసేకి సాంగ్‌ను లాంఛ్ చేశారని తెలిసిందే. ఈ పాటను తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో లాంఛ్ చేయగా.. నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ పాట యూట్యూబ్‌లో 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1.67 మిలియన్లకుపైగా లైక్స్‌లో నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో నిలిచింది. కపుల్ సాంగ్ వైబ్‌కు ఫిదా అయిపోతున్న మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్ ఇప్పటికే నెట్టింట రీల్స్ చేస్తున్నారు. మరోవైపు ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ కూడా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మొత్తానికి విడుదలకు ముందే పుష్ప ది రూల్ మరో మ్యూజికల్ హిట్‌గా నిలిచిపోవడం పక్కా అయిపోయినట్టేనని తాజా అప్‌డేట్స్ చెబుతున్నాయి. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# సెప్టెంబర్‌లో దేవర

ఎన్టీఆర్ 'దేవర' చిత్రం ముందస్తుగా ప్రకటించినట్లు అక్టోబర్ 10వ తేదీన కాకుండా రెండు వారాల ముందుగా సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కొరటాల శివ దర్శకత్వంలో అత్యుత్తమ సాంకేతిక హంగులతో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో సైఫ్‌అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. రెండు భాగాలుగా ఈ సినిమాను రూపొందిస్తుండగా.. తొలిభాగం సెప్టెంబర్ 27న విడుదలకానుంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్, ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందని, ఎన్టీఆర్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన పాత్రలో కనిపిస్తారని చిత్ర బృందం పేర్కొంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆర్.రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్: సాబుసిరిల్, నిర్మాతలు: మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె, దర్శకత్వం: కొరటాల శివ.



# ఆ లేడీ బాస్ ఎవరో తెలిసిపోయింది

వెంకీ కుడుముల దర్శకత్వంలో టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమా రాబిన్‌హుడ్ లేడీ బాస్ ల్యాండింగ్ అవుతున్నట్టు తెలిపిన మేకర్స్.. ఇంతకీ ఆ లేడీ బాస్ ఎవరనేది సస్పెన్స్‌లో పెట్టారు. ముందుగా ఇచ్చిన అప్‌డేట్ ప్రకారం ఆ లేడీ బాస్ ఎవరో క్లారిటీ ఇచ్చారు. ఆ భామ ఎవరో కాదు శ్రీలీల . ఈ బ్యూటీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్‌ను షేర్ చేశారు. ఈ లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే రాబిన్‌హుడ్ గ్లింప్స్ వీడియోలో డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు%ొ% అంటూ సాగుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా.. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# విజయ్ సేతుపతి మహారాజ రివ్యూ

కథను నమ్మి సినిమాలు చేసే స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కూల్ అండ్ సింపుల్‌గా కనిపిస్తూనే డిఫరెంట్ రోల్స్‌తో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేస్తుంటాడు మక్కళ్ సెల్వన్. ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం మహారాజ భారీ అంచనాల మధ్య నేడు తెలుగు, తమిళ రాష్ట్రాల్లో విడుదలైంది. మరి సినిమా అంచనాలు అందుకుందా..? అనేది చూద్దాం..

**నటీనటులు :**

విజయ్ సేతుపతి, అభిరామి, మమతామోహన్ దాస్, భారతి రాజా, దివ్యభారతి, అనురాగ్ కశ్యప్, మునిష్ కాంత్

డైరెక్టర్ : నితిలన్ సామినాథన్

నిర్మాతలు: సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి

మ్యూజిక్ డైరక్టర్ : అజనీష్ లోక్‌నాథ్

సినిమాటోగ్రాఫర్: దినేష్ పురుషోత్తమన్

ఎడిటర్: ఫిలోమిన్ రాజ్

**కథ ఏంటంటే..?**

సెలూన్ షాపు నిర్వహించే మహారాజ (విజయ్ సేతుపతి) తన కూతురు జ్యోతితో కలిసి నివసిస్తుంటాడు. ముగ్గురు దొంగలు తనపై దాడి చేసిన తన లక్ష్మిని ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. అయితే పోలీసులు ఇంతకీ లక్ష్మి ఎవరో డైలమాలో పడి కేసు నమోదు చేసేందుకు నో చెప్తారు. కానీ పోలీసులు అదేంటనే అన్వేషణ మాత్రం కొనసాగిస్తుంటారు. ఇంతకీ లక్ష్మి ఎవరు..? మహారాజ అంత జాగ్రత్త ఎందుకు తీసుకుంటాడు..? ఇంతకీ వాళ్లు లక్ష్మి ఎవరో కనిపెడతారా..? లక్ష్మిని మళ్లీ తెచ్చుకోవడమే మహారాజ లక్ష్యమా..? అనే ప్రశ్నల చుట్టూ కథ సాగుతుంది.

**బలం :**

విజయ్‌సేతుపతి తన 50వ సినిమాను ప్రకటించడం.. యూనిక్ రోల్‌లో కనిపిస్తుండటంతో సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెరిగిపోయింది. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే తనకు పర్‌ఫెక్ట్‌గా సరిపోయే పాత్రను తీసుకోవడం. ఫస్ట్ హాఫ్‌లో ఓ వైపు నిజాయితీ గల తండ్రిగా.. మరోవైపు సెకండాఫ్‌లో తాను ఎంతగానో ప్రేమించే లక్ష్మి కోసం వెతికే వ్యక్తిగా విజయ్ సేతుపతి నటన అద్భుతం. సినిమా మొత్తం విశేషమైన స్క్రీన్ ప్రజెంటేషన్‌తో తన మార్క్ చూపించాడనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కనిపించింది తక్కువ సేపే అయినా అద్భుతమైన యాక్టింగ్‌తో అదరగొట్టేశాడు. అనురాగ్ కశ్యప్ నటనను వన్ ఆఫ్ ది హైలెట్ పాయింట్‌గా చెప్పొచ్చు. భావోద్వేగ సన్నివేశాలు, ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు థ్రిల్ అందిస్తాయి. ఈ సన్నివేశాల్లో విజయ్ సేతుపతి సహజ సిద్ధంగా నటించి అదిరిపోయే నటనను ప్రదర్శించాడు.

**బలహీనతలు:**

చక్కటి స్క్రీన్‌ప్లే ఉన్నప్పటికీ.. కథనం ట్విస్టులతో కథను కొంచెం అయోమయంలో పడేసి.. ఇదే థీమ్‌తో వచ్చిన ఇతర సినిమాలను ప్రేక్షకులను గుర్తు తెచ్చేలా చేయడం. ఫస్ట్ హాఫ్‌లో వచ్చే డార్క్ కామెడీతో అందరితో కనెక్ట్ అవకపోవడం. సినిమా ఐదు నిమిషాలు మిస్ అయినా కథ ఇంతకీ వర్తమానంలో ఉందా..? భూతకాలంలోనిదా అని చెప్పడం కష్టం.

**టెక్నికల్‌గా..**

దినేశ్ పురుషోత్తమన్ సమర్థవంతమైన సినిమాటోగ్రఫీ.. ఫిలోమిన్ రాజ్ పర్‌ఫెక్ట్ ఎడిటింగ్.. నిర్మాణ విలువలు బాగున్నాయి. అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బ్యాక్ బోన్ అనే చెప్పాలి. తెలుగు డబ్బింగ్, డైలాగ్స్ ప్రజెంట్ చేసిన విధానం బాగుంది. తన రెండో సినిమా కోసం రైటర్ కమ్ డైరెక్టర్ నిథిలన్ స్వామినాథన్ కఠినమైన కథనాన్ని ఎంచుకున్నప్పటికీ ఆకట్టుకునే కథను అందించారు. కొన్ని సన్నివేశాల్లో నెమ్మదిగా సాగే కథ ప్రేక్షకులు ఆసక్తిని కోల్పోయేలా చేస్తుంది.

**తీర్పు:**

మహారాజ భావోద్వేగాలు, ప్రతీకారం లాంటి అంశాల చుట్టూ నెమ్మదిగా సాగే కథ. విజయ్ సేతుపతి నటనను ఇష్టపడే వారు చూసేయచ్చు. నెమ్మదిగా సాగే కథ, కథనంతో కూడి సినిమాలను ఇష్టపడే వారికి ఈ వారాంతంలో మహారాజ చూడదగ్గ సినిమా అని చెప్పొచ్చు.




# సైలెంట్‌గా ఓటీటీలోకి లవ్‌మీ

టాలీవుడ్ యాక్టర్ ఆశిష్ కాంపౌండ్ నుంచి వచ్చిన హార్రర్ లవ్ థ్రిల్లర్ 'లవ్‌మీ' 'ఇఫ్ యు డేర్' ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ చిత్రాన్ని అరుణ్ భీమవరపు డైరెక్ట్ చేశాడు. బేబి ఫేం వైష్ణవి చైతన్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. మే 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మూడు వారాల తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఇంగ్లిష్ సబ్ టైటిల్స్‌తో వీక్షించే వీలులవ్ మీ సైలెంట్‌గా ఓటీటీ ఎంట్రీ ఇవ్వడం గమనార్హం. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా సైలెన్స్‌గా ఓటీటీలోకి వచ్చిన లవ్ మీ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తుందనేది చూడాలి. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..? ఏమవుతుంది..? అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన లవ్ మీ చిత్రాన్ని దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగమల్లిడి సంయుక్తంగా నిర్మించారు. ఈ మూవీకి పీసీ శ్రీరామ్ కెమెరామెన్ కాగా.. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు.


# జీవితానికి తోడు అవసరమా?

దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక మమతామోహన్‌దాస్. ఆమె మంచి గాయని కూడా కావడం విశేషం. కొన్నాళ్ల క్రితం ఆనారోగ్యం కారణంగా సినిమాలకు దూరమైన మమతా.. మళ్లీ తన మాతృభాష మలయాళంలో బిజీ అయ్యింది. తమిళంలో విజయ్‌సేతుపతితో కలిసి ఆమె నటించిన చిత్రం 'మహారాజా'గా తెలుగులో విడుదల కానుంది. ఇలా వరుసగా అవకాశాలు అందుకుంటూ, పూర్వవైభవాన్ని దక్కించుకుంటున్నది మమతామోహన్‌దాస్. ఇదిలావుంటే.. 39ఏళ్ల ఈ అందాలభామ ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి, డేటింగ్ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'లాస్ ఏంజెల్స్ ఉన్నప్పుడు ఒకరిని ఇష్టపడ్డాను. కానీ ఆ బంధం ఎక్కువకాలం కొనసాగలేదు. ఒత్తిడితో కూడిన బంధాలు నిలవవు. బంధం బలంగా ఉండాలి. ఇప్పుడైతే మానసికంగా ధృఢంగా ఉన్నాను. నాకైతే జీవితానికి కచ్చితంగా తోడు అవసరమని నేను అనుకోవడంలేదు. నా మైండ్‌సెట్‌కి దగ్గరగా ఉండే వ్యక్తి దొరికితే అప్పుడు పెళ్లి గురించి ఆలోచిస్తా. ఒకవేళ అదే జరిగితే.. అందరికీ చెప్పే చేసుకుంటా' అని చెప్పింది మమతా మోహన్‌దాస్.



# అర్జునుడిగా కనిపిస్తాడా?

'కల్కి 2898' సినిమాలో అర్జునుడిగా విజయ్ దేవరకొండ కనిపించబోతున్నాడా? వాతావరణం అవుననే చెబుతున్నది. 'కల్కి' పురాణాలతో మిళితమైన ఫిక్షన్ సినిమా. ఆరువేల సంవత్సరాల క్రితం జరిగిన కురుక్షేత్ర సంగ్రామానికి అశ్వత్థామ వృత్తాంతానికి ఈ కథకు సంబంధం ఉందని ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలే చెబుతున్నాయి. వృద్ధుడైన ద్రోణసుతుడు అశ్వత్థామను చూపిస్తూనే, యువకుడైన అశ్వత్థామను కూడా టీజర్‌లో చూపించారు దర్శకుడు. కాబట్టి కచ్చితంగా ఆరు వేల సంవత్సరాల క్రితం ఏం జరిగిందో ఇందులో చూపించే అవకాశం ఉంది. అశ్వత్థామ వృత్తాంతంలో కృష్ణార్జునుల పాత్రలు చాలా కీలకం కాబట్టి అర్జునుడి పాత్రను విజయ్ దేవరకొండతో చేయించడం జరిగిందనేది ఫిల్మ్‌వర్గాల్లో వినిపిస్తున్న మాట. మరి 'కల్కి'గా కనిపించనున్న ప్రభాసే.. కృష్ణుడిగా కూడా కనిపిస్తారా? అనేది తెలియాల్సివుంది.






# ఎనిమిదేండ్ల నిరీక్షణకు తెర








ప్రతిష్ఠాత్మక హాకీ ఇండియా లీగ్ మళ్లీ వస్తోంది. ఎనిమిదేండ్ల నిరీక్షణకు తెరదించుతూ ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా టోర్నీ షురూ కానుంది. దాంతో, హాకీ ఇండియా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆరంభించింది. ఈ మెగా లీగ్‌లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఉన్న జట్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. అంతేకాదు ఆటగాళ్లు, సహాయక సిబ్బంది కోసం ప్రత్యేక అప్లికేషన్ ఫామ్‌ను అందుబాటులో ఉంచింది. దరఖాస్తులు స్వీకరించేందుకు జూన్ 30 ఆఖరి తేదీ అని హాకీ ఇండియా వెల్లడించింది. 'ఇదొక గొప్ప ముందడుగు. హాకీ ఇండియా లీగ్ పునఃప్రారంభానికి మరింత చేరువయ్యాం. ఈ లీగ్‌ను హాకీ ఆటగాళ్లు, అభిమానులు ఎంతగానో ఇష్టపడతారు. భారత ఆటగాళ్లకు ప్రపంచంలోని హాకీ స్టార్లతో పోటీ పడేందుకు ఇదొక చక్కని అవకాశం' అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలిప్ టర్కీ అన్నాడు. భారత గడ్డపై 2017లో చివరిసారిగా హాకీ ఇండియా లీగ్ జరిగింది. ఆ తర్వాత మెగా టోర్నీ నిర్వహణ కుదరలేదు. అయితే.. నిరుడు (2023) హాకీ ఇండియా లీగ్ టోర్నీ ఈ ఏడాది డిసెంబర్ %-% వచ్చే ఏడాది ఫిబ్రవరి మధ్య హాకీ ఇండియా లీగ్ షురూ కానుంది. ఈ మెగా టోర్నీలో ప్రపంచ స్థాయి జట్లు పోటీ పడనున్నాయి. మొత్తంగా పురుషుల విభాగంలో 8 జట్లు, మహిళల విభాగంలో ఆరు జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈసారి టోర్నీకి ఓ ప్రత్యేకత ఉంది. మహిళలకు తొలిసారి అవకాశమిచ్చారు. దాంతో, హాకీ ఇండియా లీగ్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండనుంది.

## పాకిస్థాన్ ఓటమిపై జోకేసిన అమెరికా అధికారి

న్యూయార్క్: టీ20 వరల్డ్‌కప్ లో పాకిస్థాన్ జట్టు అమెరికా చేతిలో ఓడిన విషయం తెలిసిందే. అయితే ఆ ఓటమి గురించి ఆ దేశ ప్రభుత్వ అధికారి మాథ్యూ మిల్లర్‌ను మీడియా సమావేశంలో ఓ జర్నలిస్టు ప్రశ్న వేశారు. కొత్తగా క్రికెట్ ఆడుతున్న అమెరికా జట్టు మాజీ చాంపియన్లను ఓడించింది, దీనిపై మీ కామెంట్ ఏంటని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు అధికారి స్పందిస్తూ.. బహుశా క్రికెట్ ఆటలో పాకిస్థాన్‌కు అనుభం లేదేమో అని ఆయన అన్నారు. నాకు అనుభవం లేని విషయాల్లో కామెంట్ చేయడం కష్టంగా మారుతుందని, బహుశా పాకిస్థాన్ జట్టు కూడా ఆ దశలో ఉందేమో అని ఆయన పేర్కొన్నారు. టీ20 వరల్డ్‌కప్‌లో గత వారం అమెరికా జట్టు పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చింది. సూపర్ ఓవర్‌లో ఆ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. నేత్రావల్కర్ ఉత్తమ బౌలింగ్ ప్రదర్శనతో అమెరికాను ఆదుకున్నారు. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో 159 రన్స్ చేసింది. అయితే మ్యాచ్ టై కావడంతో.. సూపర్ ఓవర్‌కు వెళ్లింది. తొలుత సూపర్ ఓవర్‌లో అమెరికా 18 రన్స్ చేయగా, పాకిస్థాన్ కేవలం 13 రన్స్ చేసి ఓడిపోయింది. అమెరికా చేతిలో పాక్ ఓడడంతో.. ఆ జట్టుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. స్వంత దేశంలో క్రీడాభిమానులు దుమ్మెత్తిపోశారు. ఇక ఆన్‌లైన్‌లో అయితే మీమ్స్‌తో చెలరేగిపోయారు. బాబర్ బృందాన్ని తమ కామెంట్లతో ఆటాడుకున్నారు. ప్రస్తుతం గ్రూప్ ఏలో ఇండియా, అమెరికా జట్లు టాప్‌లో ఉన్నాయి. సూపర్8పై దృష్టి పెట్టాయి. పాక్ తన చివరి మ్యాచ్‌లో ఆదివారం ఐర్లాండ్‌తో తలపడనున్నది.

## ప్రపంచ జూనియర్ చెస్ విజేత దివ్య

గాంధీనగర్: ప్రపంచ జూనియర్ బాలికల చెస్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన దివ్య దేశ్‌ముఖ్ విజేతగా నిలిచింది. గురువారం జరిగిన ఆఖరి రౌండ్ పోరులో 18 ఏండ్ల దివ్య..బల్గేరియాకు చెందిన బెలోస్లవా క్రస్టెవా(బల్గేరియా)పై అద్భుత విజయం సాధించింది. దీంతో టోర్నీలో మొత్తం 11 పాయింట్లకు గాను ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య 10 పాయింట్లు దక్కించుకుని చాంపియన్‌షిప్ దక్కించుకుంది.
మరియమ్ మిక్చియాన్(అర్మేనియా, 9.5), అయాన్ అల్లావెర్దియెవా (అజర్‌బైజాన్,8.5) వరుసగా రెండు, మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. ఓపెన్ విభాగంలో నోగర్‌బెక్ కజిబెక్ (కజకిస్థాన్) విజేతగా నిలిచాడు.





## ప్రపంచ జూనియర్ చెస్ విజేత దివ్య

గాంధీనగర్: ప్రపంచ జూనియర్ బాలికల చెస్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన దివ్య దేశ్‌ముఖ్ విజేతగా నిలిచింది. గురువారం జరిగిన ఆఖరి రౌండ్ పోరులో 18 ఏండ్ల దివ్య..బల్గేరియాకు చెందిన బెలోస్లవా క్రస్టెవా(బల్గేరియా)పై అద్భుత విజయం సాధించింది. దీంతో టోర్నీలో మొత్తం 11 పాయింట్లకు గాను ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య 10 పాయింట్లు దక్కించుకుని చాంపియన్‌షిప్ దక్కించుకుంది.
మరియమ్ మిక్చియాన్(అర్మేనియా, 9.5), అయాన్ అల్లావెర్దియెవా (అజర్‌బైజాన్,8.5) వరుసగా రెండు, మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. ఓపెన్ విభాగంలో నోగర్‌బెక్ కజిబెక్ (కజకిస్థాన్) విజేతగా నిలిచాడు.



## క్వార్టర్స్‌కు సుమిత్-సిక్కి జోడీ

సిడ్నీ: భారత మిక్స్‌డ్ ద్వయం సుమిత్‌రెడ్డి-సిక్కిరెడ్డి ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ క్వార్టర్స్‌కు చేరారు. మిక్స్‌డ్ డబుల్స్ కేటగిరీలో గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ పోరులో ఈ భారత జోడీ 21-11, 21-11తో కై చెన్-కై కి బెర్నిస్ (ఆస్ట్రేలియా)పై అలవోకగా గెలిచి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. టాప్ సీడ్ చైనా షట్లర్లు జెంగ్ బంగ్ జియాంగ్-య జిన్ వీ తో క్వార్టర్స్‌లో ఈ జోడీ తలపడుతుంది. పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-17, 21-15తో మిషా జిల్బెర్మన్ (ఇజ్రాయెల్)ను ఓడించగా మరో పోరులో సమీర్ వర్మ 21-14, 14-21, 21-19తో ఎనిమిదో సీడ్ షట్లర్ లా కీన్ యీ (సింగపూర్)కు షాకిచ్చి క్వార్టర్స్ చేరాడు. కిరణ్ జార్జి 20-22, 6-21తో కెంటా నిషిమొటో (జపాన్) చేతిలో చిత్తుగా ఓడాడు. ఆకర్షి కశ్యప్ 21-16, 21-13తో కై కి బెర్నిస్‌ను ఓడించి క్వార్టర్స్‌కు అర్హత సాధించింది.




## హెల్మెట్‌లో ఇరుక్కున్న బంతి షాక్‌లో బ్యాటర్

క్రికెట్ ఆట ఎంత సరదగా అనిపిస్తుందో.. అప్పుడప్పుడు అంతే ప్రమాదకరం కూడా. బంతి తలకు తగిలి డగౌట్‌కు వెళ్లిన క్రికెటర్లు.. మైదానంలోనే కుప్పకూలిన ఫిలిప్ హ్యూస్ లాంటి వాళ్లను చూశాం. తాజాగా టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ క్రికెటర్‌కు అచ్చం అలాంటి పరిస్థితే ఎదురైంది. అయితే.. ఓపెన్ తంజిమ్ హసన్ అదృష్టం కొద్దీ పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అసలేం జరిగిందంటే.. ? గురువారం ఉదయం గ్రూప్ డిలో ఉన్న నెదర్లాండ్స్ బంగ్లాదేశ్ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నెదర్లాండ్స్ పేసర్ వివియన్ కింగ్మా బౌలింగ్‌లో బంగ్లా ఓపెన్ తంజిమ్‌కు విచిత్ర పరిస్థితి ఎదురైంది. డచ్ బౌలర్ సంధించిన బౌన్సర్ ఆడే ప్రయత్నంలో బంతి ఏకంగా అతడి హెల్మెట్‌లో ఇరుక్కుపోయింది. దాంతో, అతడు ఒక్క క్షణం షాక్‌కు గురయ్యాడు. కొంచెం సేపటికి తేరుకొని హెల్మెట్ తీసి పట్టీల మధ్య ఇరుక్కున్న బంతిని తొలగించాడు. రీప్లేలో ఇదంతా గమనించిన ఫిజియో పరుగెత్తుకొని మైదానంలోకి వచ్చి కంకషన్ టెస్టు(%జశీఅఫబంంఱశీఅ ువర్%) చేశాడు. అయితే.. తంజిమ్ తలకు చిన్నపాటి గాయం కూడా కాకపోవడంతో బంగ్లా శిబిరం 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుంది. అనంతరం తంజిమ్ 35 పరుగుల వద్ద ఔటయ్యాడు.



## చరిత్ర సృష్టించిన శృతి వోరా

ఢిల్లీ: భారత ఈక్వెస్ట్రియన్ (గుర్రపు స్వారీ) చరిత్రలో మరో సంచలనం. స్లోవేనియాలోని లిపికా వేదికగా ఈ నెల 7 నుంచి 9 వరకూ జరిగిన త్రీ స్టార్ గ్రాండ్‌ప్రి ఈవెంట్‌లో భారత ఈక్వెస్ట్రియన్ శృతి వోరా చాంపియన్‌గా నిలిచింది.
మాగ్ననిమస్ (గుర్రం పేరు)తో కలిసి సీడీఐ-3 విభాగంలో శృతి 67.761 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రీడలో త్రీ స్టార్ గ్రాండ్‌ప్రి గెలిచిన తొలి ఈక్వెస్ట్రియన్‌గా శృతి రికార్డులకెక్కింది.

# శాంతియుత పరిష్కారానికి భారత్ ప్రయత్నాలు కొనసాగుతాయ్

**ఢిల్లీ, నేటిధాత్రి :**
రష్యా–ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతియుత పరిష్కారం భారతదేశం ప్రయత్నాలు కొనసాగుతూనే ఉంటాయని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. జీ–7 దేశాల 50వ సదస్సులో పాల్గొనేందుకు ఇటలీకి వెళ్లిన ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల ద్వైపాక్షిక అంశాలపై వారు చర్చించారు.
రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భవిష్యత్తులో అనుసరించాల్సిన విధానాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. అదేవిధంగా రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపై కూడా నేతలిద్దరూ ఒకరి అభిప్రాయాలను ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా రష్యా–ఉక్రెయిన్ నడుమ ఉద్రిక్తతలకు పరిష్కారంపై భారతదేశం స్టాండ్‌ను ప్రధాని వివరించారు.
రష్యా–ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతి నెలకొనాలనే తాము కోరుకుంటున్నామని.. చర్చల ద్వారా, దౌత్య మార్గాల ద్వారా శాంతియుత పరిష్కారం దక్కాలని తాము భావిస్తున్నామని ప్రధాని మోదీ జలెన్స్కీకి తెలియజేశారు. సమావేశానికి ముందు నేతలిద్దరూ కలుసుకోగానే ఒకరినొకరు గట్టిగా కౌగిలించుకుని తమ మధ్య ఆప్యాయతను చాటారు. జెలెన్స్కీతో సమావేశానికి ముందు ప్రధాని మోదీ.. ఫ్రాన్స్ అధ్యక్షుడి ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ అయ్యారు.

# రుణమాఫీపై కాంగ్రెస్ సర్కార్ ఆంక్షలు గర్హనీయం

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన ప్రాతిపదికగా ప్రభుత్వం రుణమాఫీ అమలు నిర్ణయంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ ఆంక్షలు గర్హనీయమని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు విడుతల్లో ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు ఉండగా, కేంద్రం గరిష్టంగా 36.1 లక్షల మంది రైతులకే అమలు చేసిందని వెల్లడించారు.
కేసీఆర్ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామని చెప్పారు. ఇందులో భాగంగా 11 విడుతల్లో రైతుల ఖాతాల్లో రూ.72,910 కోట్లు జమచేశామని తెలిపారు. యాసంగిలో ఎకరాకు రూ.5 వేలు అరకొరగా ఇచ్చి కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకున్నదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. సాగునీళ్లు, కరెంటు, పంటల కొనుగోళ్లలో రైతాంగాన్ని ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్?

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరవాత కాంగ్రెస్‌లో మరోమారు ఆశలు చిగురిస్తున్నాయి. కొంచెం కష్టపడితే మోడీని గద్దె దించవచ్చన్న ధీమాలో ఉన్నారు. ఇప్పుడున్న ఎన్‌డిఎ పక్షాలను లాగితే ప్రభుత్వం తమే అన్న ఆలోచనలో కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. మరోవైపు ప్రియాంకను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకని వచ్చే ప్రయత్నాలు దాదాపుగా ఖరారు అయ్యాయి. రాహుల గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేస్తే అక్కడ ప్రియాంకను నిలబెట్టేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమచారం. వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ స్థానానికి రాజీనామా చేయనున్నారని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికైన రాహుల్ గాంధీ.. ఆ స్థానానికి ఇవాళో, రేపో రాజీనామా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. దీనిపై రాహుల్ గాంధీ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. టీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు చోట్ల నుంచి పోటీ చేశారు. కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ రాహుల్ ఎంపీగా పోటీ చేశారు. ఈ రెండు చోట్లా రాహుల్ భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే, నిబంధన ప్రకారం.. ఎన్నికల ఫలితాలు విడుదలైన రెండు వారాల్లో ఏదో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఇటీవల వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించారు రాహుల్.. వయనాడ్, రాయబరేలీ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా ఉండే నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. మరి రాహుల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. రాహుల్ గాంధీ వయనాడ్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేస్తే ఆ చోటు నుంచి ఎవరు పోటీ చేస్తారనే చర్చ కూడా అప్పుడే ప్రారంభమైంది. వయనాడ్ నియోజకవర్గానికి రాహుల్ రిజైన్ చేస్తే.. అక్కడి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. లేదంటే కేరళకు చెందిన సీనియర్ నేతను అక్కడి నుంచి పోటీకి దించే అవకాశం కూడా ఉందంటున్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలంటే యూపీలో కాంగ్రెస్ పుంజుకోవడం అనివార్యం. అందుకే.. రాహుల్ గాంధీ రాయబరేలీ స్థానంలోనే కొనసాగాలని యూపీ కాంగ్రెస్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో రాహుల్ సైతం రాయబరేలీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాజాగా ప్రియాంకా వయనాడ్ నుంచి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్నది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని, దీంతో అక్కడ జరిగే ఉపఎన్నికలో ప్రియాంక పోటీచేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక.. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీపై పోటీచేస్తారని ప్రచారం జరిగింది. అమెకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో అదంతా ఒట్టి ప్రచారమేనని తేలిపోయింది. తర్వాత 2022లో జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకున్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తానే ముఖ్యమంత్రి అభ్యర్థినంటూ పేర్కొన్నారు కూడా. కానీ, తర్వాత ఆ మాటలను వెనక్కి తీసుకున్న ఆమె.. ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. ఇక తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తన తల్లి సోనియా గాంధీ ఇన్నాళ్లూ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి పోటీచేస్తారని అంతా అనుకున్నారు. కానీ అక్కడ రాహుల్ పోటీచేసి విజయం సాధించారు. అయితే కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్.. వయనాడ్‌ను అట్టిపెట్టుకుని రాయ్‌బరేలి స్థానానికి రాజీనామా చేస్తారనే ప్రచారమూ జరిగింది. అయితే ఇప్పుడు వయనాడ్‌పూ ఆయన వదిలిపెడతారని చర్చ జరుగుతున్నది. దీంతో ఇక్కడ ప్రియాంకను నిలబెట్టి దక్షిణాదిలో మరింతగా ప్రచారం చేయాలని చూస్తున్నారు.

# రాష్ట్రంలో ముమ్మరంగా వ్యవసాయ పనులు

**నిజాబాద్, నేటిధాత్రి :**
ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం కొనసాగుతున్నట్లుగా ఉంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా పూర్తిస్థాయిలో వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. తొలకరి సకాలంలో వచ్చినా విస్తృతంగా వర్షాలు పడడంలేదు. దీంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్నా తరుణంలో వర్షాలు మరింతగా పడాలని చూస్తున్నారు. కాల్వలు, ప్రాజెక్టుల్లోకి అప్పుడే నీరు చేరడం లేదు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవంటున్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నమని పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని జూన్ మొదటి వారంలోనే తాకాయి. ఈ సారి రుతుపవనాలు త్వరగానే వచ్చాయి. ఈసారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా



నమోదయ్యే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్‌లో నెలలో మాత్రం సాధారణ వర్షపాతమే నమోదు కానుందని తెలిపింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రలకు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు
పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.

# నీట్ అక్రమాలపై మోడీ మౌనం

**ఢిల్లీ, నేటిధాత్రి :**
ఎంబీబీఎస్ సహా వైద్య విద్యా కోర్సుల్లో అడ్మిషన్లకు నిర్వహించిన 'నీట్–యూజీ 2024'లో జరిగిన కుంభకోణాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ), విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ద్వారా కప్పిపుచ్చే ప్రయత్నాలను కేంద్రం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. సుప్రీంకర్టు పర్యవేక్షణలో జరుగుతున్న ఫోరెన్సిక్ విచారణే లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడుతుందన్నారు. నీట్ పేపర్ లీక్ కాకపోతే, బీహార్‌లో పేపర్ లీక్ పేరుతో 13 మందిని ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. కోచింగ్ సెంటర్ యజమాని, పరీక్షా కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కు కావడం వల్లే నీట్ పరీక్షా పత్రం లీకైందని, డబ్బులు ముట్టాయని ఖర్గే పేర్కొన్నారు. గుజరాత్‌లోని గోధ్రాలో చీటింగ్ రాకెట్ గుట్టు రట్టు కాలేదా? అని నిలదీశారు. ఎన్టీఏను దుర్వినియోగం చేసిన కేంద్రం దేశంలోని 24 లక్షల మంది యువత ఆకాంక్షలను తుంగలో తొక్కిందన్నారు. నీట్ యూజీ–2024 కుంభకోణంలో మార్కులు, ర్యాంకులు భారీగా రిగ్గింగ్ చేయడం వల్ల రిజర్వుడ్ సీట్ల కటాఫ్ కూడా పెరిగిందని చెప్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులకూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లు రాకుండా చేసేందుకే కేంద్రం ఈ ఆటలాడినట్లు కనిపిస్తోందన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్‌ను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. దీనిపై విచారణ జరుపాలన్న డిమాండ్‌ను పట్టించుకోక పోవడం బాధ్యతా రాహిత్యం అని వ్యాఖ్యానించింది.

# తెలంగాణను రోల్‌మాడల్‌గా నిలబెడతాం

**నల్లగొండ, నేటిధాత్రి :**
రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మూడు –నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తామని చెప్పుకొచ్చారు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్‌లను మంత్రి కోమటిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రగతి భవన్, ఫామ్ హౌస్ కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్ చదువు గురించి ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి?ందని .. పాఠశాలల నుండి విశ్వవిద్యాలయం వరకు విద్యావ్యవస్థను పటిష్ఠ పరచడమే ప్రభుత్వం ముందున్న ధ్యేయమని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఏర్పడి పందేళ్లైనా అసలైన రాష్ట్రం డిసెంబర్ 3 న వచ్చిందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# గ్రామాల్లో రాజకీయ సందడి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగియడంతో ఇరు తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ రాజకీయ సందడి మొదలయ్యింది. వచ్చేది స్థానిక ఎన్నికల కాలం కావడంతో ఛోటామోటా నేతలు ఇప్పటికే హడావిడి చేస్తున్నారు. ఎపిలో కొత్తగా ఎంపికయిన ఎమ్మెల్యేలు కూడా గ్రామాల బాట పడుతున్నారు. ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. దీంతో తెలంగాణతో పాటు ఎపిలోనూ రాజకీయ సందడి మొదలయ్యింది. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపించింది. అయితే అది ప్రచారమే కావడం వల్ల ఇప్పుడు అసలుసిసలుగా రాజకీయం ఉండబోతున్నది. ఇచ్చిన హామీల మేరకు ప్రజలు కూడా నిలదీసే పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రజలకు దన్యవాద కార్యక్రమాలల్లో ఉన్నారు. జిల్లాల్లో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తు న్నాయి. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టించిన బిఆర్ఎస్ నేతలు గ్రామాల్లో తలెత్తుకునే పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనపై వివరిస్తూ బీజేపీ నేతలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గెలిచిన వారు ఎపిలో ప్రజలను నేరుగా కలుసుకునేలా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారు.

# పక్క రాష్ట్రాన్ని చూసి రేవంత్ నేర్చుకోవాలి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సీఎం రేవంత్‌రెడ్డి పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రికి మూడు రోజుల క్రితం లేఖ రాశానని తెలిపారు. మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే వృద్ధాప్య పెన్షన్లను 2 వేల నుంచి 4 వేలు పెంచుతూ సంతకం పెట్టారు. తెలంగాణలో వృద్ధాప్య పెన్షన్లు 4 వేలు చేస్తానని రేవంత్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అయింది. సర్కార్ బడుల్లో ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ వరకు పంపిణీ చేసే పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చి మళ్లీ తీసుకున్నారు. రాష్ట్ర ఖజానాపై మరో భారం పడుతుంది. వ్యక్తిగత కారణాలతో ప్రజా ధనాన్ని వృథా చేస్తే ఊరుకోం. అధికారుల నిర్లక్ష్యం వల్ల కేసీఆర్ బొమ్మ పుస్తకాలపై వచ్చి ఉండొచ్చు, వారి పై చర్యలు తీసుకోవాలి. కానీ ఇచ్చిన పుస్తకాలు తీసుకోవద్దు. పుస్తకాలపై జాతీయ గీతం ఉందని తెలిసింది దాన్ని తీసేయడం మంచి పద్ధతి కాదు. ఏపీలో గత ముఖ్యమంత్రి బొమ్మ ఉన్న పుస్తకాలు పిల్లలకు ఇచ్చారు. అధ్యక్షుడి మార్పుపై బీజేపీ నిర్ణయం తీసుకుంటుంది. ప్రజలు బీఆర్ఎస్,కాంగ్రెస్ అవినీతిని చూశారు. ప్రజలు మా వైపు ఉన్నారు. ఏ స్కాం జరిగిన దానిపైన విచారణ జరుగుతుందని తెలిపారు.

# అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చారు.. కానీ పోస్టింగ్ ఇవ్వలేదు

## రేవంత్ ఇంటి ముందు గురుకుల టీచర్ల ఆందోళన


**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నాల పర్వం కొనసాగుతూనే ఉంది. మొన్న స్టాఫ్ నర్సులు, ఏఈఈ అభ్యర్థులు ఆందోళన చేయగా, తాజాగా గురుకుల టీచర్లు ఆందోళనకు దిగారు. తమకు అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చారు.. కానీ పోస్టింగ్ ఇవ్వలేదంటూ గురుకుల టీచర్లు ధర్నాకు దిగారు. లోక్‌సభ ఎన్నికల ముందు అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ఎత్తేశారు. అయినప్పటికీ పోస్టింగ్‌లు ఇవ్వడం లేదని బాధితులు వాపోయారు. గురుకుల అధికారులను సంప్రదిస్తే.. ప్రభుత్వం అనుమతులు ఇస్తేనే పోస్టింగ్స్ ఇస్తామని చెబుతున్నారని అభ్యర్థులు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకోసం లబ్దిదారుల ఎదురుచూపు

**ఖమ్మం, నేటిధాత్రి :**
తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినా, ఎన్ఇనకల కారణంగా ఇంకా పట్టాలకు ఎక్కించలేదు. దీంతో ఇప్పుడు ప్రజలు తమకు ఇల్లు ఎప్ఉడు వస్తాయని ఎదురు చూస్తున్నారు. పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం కూడా కసరత్తు ప్రారంభించింది. ఇన్నాళ్లూ ఎన్నికల కోడ్ కారణంగా ముందు కదలని ప్రక్రియను ఇప్పుడు వేగవంతం చేసి ప్రజలకు ఇచ్చిన హామీని ఇలబెట్టుకోవాలని చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో పేదలకు ఇల్లు ఒకటి. ఇప్పటికే ప్రజాపాలన పేరుతో అర్హుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామీని అమలు చేస్తామని గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదేపదే హామీ ఇస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తామని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు కావాలని అభ్యర్థిస్తూ 83 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని ఇప్పటి వరకు స్క్రూట్నీ చేయలేదు. ఇప్పుడు వాటిని వడపోసి అసలైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఓవైపు ఈ ప్రక్రియ సాగుతుండగానే మరో వైపు అసలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా ఉండాలనే అంశంపై అధ్యయనం ప్రారంబిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డబుల్ బెడ్రూమ్ పేరుతో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పుడు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తాత్కాలిక బడ్జెట్‌లో కూడా దీనికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ పథకం కోసం రూ.7740 కోట్లు కేటాయించారు. అంతే కాకుండా ఈ పథకాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. ఈ పథకానికి హడ్కో వెయ్యికోట్ల రుణాన్ని కూడా మంజూరు చేసింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ముందుక సాగలేదు. ఇప్పుడు వాటిని త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ రాష్టాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనాలు పరిశీలించనున్నారు. ఆయా రాష్టాల్లో లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం, వాటి కోసం చెల్లిస్తున్న నిధులు అన్నింటిపై అధ్యయనం చేసి ఓ సరికొత్త మోడల్‌ను తయారు చేయనున్నారు. దాని ప్రకారం పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. దీని కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానికి తగ్గట్టుగానే నిధులు కేటాయిస్తోంది. ఐదేళ్లలో ఇరవై లక్షలకుపైగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది ప్లాన్. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఏడాదిలో 3500 ఇళ్లు నిర్మించనున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తే వివాదాలు లేకుండా ప్రక్రియ పూర్తి చేయవచ్చనే లోచన ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూట్నీ చేసి లబ్దిదారులను ఎంపిక, ఇటు ఇళ్లపై అధ్యయనం అన్నీ మూడు నెలల్లో పూర్తి చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిశ్చయించింది. తాము ఇచ్చిన హామీ మేరకు ఇల్లను నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. జాగా ఉంటే 5 లక్షలు, లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు.

# పాలనపై దృష్టి సారించిన చంద్రబాబు

**అమరావతి,జూ నేటిధాత్రి :**
రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ఇక పాలనను పట్టాలకు ఎక్కించేందుకు కసరత్తు చేస్తున్నారు. తొలిదశలో ఇచ్చిన హామీల మేరకు సిఎం నారా చంద్రబాబు నాయుడు పలు పథకాలకు సంతకాలు చేశారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించగా, మంత్రివర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ నెల 18న మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు సంబంధించి మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. అలాగే ఈ నెల 19న అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే మంత్రులుగా పలువురు బాధ్యతలు స్వీకరించారు. వీరికి శుక్రవారం శాఖలను కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటివరకు వస్తున్న సమాచారం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంతోపాటు గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పజెప్తారని చెబుతున్నారు. అలాగే నారా లోకేష్‌కు గతంలో మాదిరిగానే ఐటీతోపాటు అర్బన్ మంత్రిత్వ శాఖను కట్టబెట్టే అవకాశం ఉంది. మిగిలిన మంత్రులకు వారి సామర్థ్యాన్ని బట్టి శాఖలను చంద్రబాబు నాయుడు అప్పగిస్తారని చెబుతున్నారు. గురువారం సాయంత్రం నాటికి శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అనుకున్నారు. కానీ శాఖలను ప్రకటించలేదు. తెలుగుదేశం నేతృత్వంలోని కోటను రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కొన్ని కీలక మార్పులు దశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాల పేర్లను మాచనన్నట్లు తెలుస్తోంది. పింఛన్ పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. వీటితోపాటు మిగిలిన పథకాలకు పేర్లు మార్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు నాటి సీఎం జగన్, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేర్లు ఎక్కువగా ఉన్నాయి. వీటి పేర్లను మార్చి ఎన్టీఆర్ తోపాటు ఇతర ముఖ్యమైన నాయకుల పేర్లు పెట్టే అవకాశం ఉంది. పింఛన్ పథకానికి వైఎస్సార్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
అదే సమయంలో పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. ఇప్పటికే పెన్షన్ పెంచుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంతకాన్ని కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రూ.3 వేలు ఉన్న పెన్షన్ రూ.4 వేలకు పెంచుతు న్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, మత్స్యకారులు,



కల్లు గీత కార్మికులు, డప్పు కళాకారులు, [illegible] బాధితులు, హిజ్రాలకు ఇప్పటివరకు 3000 పెన్షన్ ఇస్తుండగా ఇకపై నాలుగు వేలు చెల్లించనున్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం మూడు వేలు ఇస్తుండగా, ఇకపై ఆరు వేలు ఇవ్వనున్నారు. కుష్టు వ్యాధితో వైకల్యం సంభవించినవారికి ఆరువేలు చెల్లించనున్నారు. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజీకి ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పదివేలు చెల్లించనున్నారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు వచ్చే నెల నుంచి అందించనున్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా మరోమారు పేరును మార్చనున్నారు.

# జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఏటా జరిగే ఆషాఢ బోనాలు జూలై7న ప్రారంభం కానున్నాయి. గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం గోల్కొండ కోటపై గల శ్రీ ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈసారి ఆషాఢంలో అమావాస్య జూలై 5న వస్తుంది. తరువాత వచ్చే ఆదివారంజూలై 7 నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ మొదటి పూజ జరిగిన తర్వాత తెలంగాణలోని ఇతర ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గోల్కొండ తర్వాతనే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్‌దర్వాజ మహంకాళి ఆలయంలో పూజలు జరుగుతాయి. ఆషాఢమాసంలో చివరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో బోనాల ఉత్సవాలు సమాప్తం అవుతాయి. గోల్కొండ కోటపై గల శ్రీఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో జూలై 7నుంచి నెల రోజుల వరకు ప్రతీ గురువారం, ఆదివారం బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరం నలు మూలల నుంచే గాక, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. గోల్కొండ బోనాల ట్రస్ట్‌బోర్డు కమిటీ పదవీకాలం ముగియడంతో దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతుందని వారు తెలిపారు. ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష పదవికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే చాలామంది రాష్ట్ర మంత్రులను కలుస్తూ తనకు అవకాశం కల్పించాలని కోరారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999